నీట్ పరీక్షాకేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు

-సిపి రష్మీపెరుమాళ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
జిల్లా కేంద్రంలో ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన 2026 నీట్(యుజి) పరీక్షాకేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధిస్తున్నట్లు సిపి రష్మీపెరుమాళ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షాకేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు, పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడానికి 163 బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలుచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల, ప్రభుత్వ డిగ్రీకాలేజీ పరీక్షాకేంద్రాల వద్ద 500మీటర్ల పరిధిలో 5గురు కంటే ఎక్కువ మంది గుమికూడరాదన్నారు. ఈనెల 21న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షాకేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను విధిగా మూసి వేయాలన్నారు. 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సిపి రష్మీపెరుమాళ్ హెచ్చరించారు.

దొంగల అరెస్టు-యాంప్లిఫయర్ స్వాధీనం

న్యాల్‌కల్, జూన్ 19, ప్రభాతవార్త:
మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలోని మజీదులో అమర్చిన ఏంప్లిఫయర్‌ను దొంగతనం చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ దోమ సుజిత్ కథనం ప్రకారం.. ఇందుకు సంబంధించి పూర్తివివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రామతీర్థంలో ఈ నెల 14న మసీదులో ఉన్న ఏంప్లిఫయర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దోచుకునిపోగా, ఈ నెల 19న పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయగా తన సిబ్బందితో మండల పరిధిలోని ముంగి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అటుగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరునిందితులను అదుపులోకితీసుకుని తమదైన శైలిలో విచారణ చేయగా, ఏంప్లిఫయర్‌ను దొంగిలించినట్లు ఒప్పుకున్నారన్నారు. వారిని సఫాన్, నోమన్‌లుగా గుర్తించామని, నోమన్‌ను ఇంతకుముందే రాయికోడ్ పోలీసులు అరెస్టు చేశారన్నారు. అరెస్టు చేసిన నిందితుల నుంచి 16వేల రూపాయల విలువగల ఏంప్లిఫయర్‌ను స్వాధీనం చేసుకుని ఇరువురిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్ఐ దోమ సుజిత్ వివరించారు.

పేరుకే సమీక్షలు.. ఆచరణలో శూన్యం..!

-ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీపండు

ఊబ చెరువులోకి వచ్చే మురికి నీరు ప్రధాన కాలువ.. ఇలా చెత్తతో

సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త:
ప్రభుత్వం అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురుగు నీరు రోడ్లపైకిచేరి దుర్వాసన వెదజల్లుతోంది. ఇటీవల కురిసిన వర్షాలతో డ్రైనేజీల్లోని చెత్తాచెదారం వర్షపు నీటితో కలిసి చెరువుల్లోకి చేరుతుండగా, కాలనీల్లో మురికినీరు నిల్వ ఉండటంతో దోమల బెడద పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. దోమల నివారణ చర్యలు కూడా కేవలం రికార్డులకే పరిమితమయ్యాయని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీపండు సదాశివపేటమున్సిపాలిటీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను సమీక్షించారు. మొమిన్‌పేట్ రోడ్డులో జరుగుతున్న పనులు, ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాలు, ఊబచెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి పారిశుధ్య నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి పనుల అమలు తదితర అంశాలపై చర్చించారు. అయితే, పట్టణంలో కొనసాగుతున్న సమస్యలను చూస్తే సమీక్షలు, సమావేశాలు కేవలం అధికారిక రికార్డులకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతోందనే భావన ప్రజల్లో పెరుగుతుండగా, చెప్పేది ఒకటి-చేసేది మరొకటి అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

యూట్యూబ్ చానల్‌పై ఫిర్యాదు

వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:
జనసేన పార్టీ అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌పై ఓ యూట్యూబ్ ఛానల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ శుక్రవారం యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడిపై జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు మురార్‌కర్ సాయికుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసిన యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు చంచు నాగరాజు, అంబటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'కిరాణ' పేరుతో నానారకాలు విక్రయం..!

-నిబంధనలకు విరుద్ధంగా మల్టీలెవల్ మార్కెటింగ్..

సిర్సనగండ్లలో ఉన్న శ్రీనివాస కిరాణా షాపు అండ్ మల్టీ లెవల్ షాపు

కొండపాక, జూన్ 19, ప్రభాతవార్త:
మల్టీ షాపింగ్‌ను తలపిస్తున్న కిరాణం అండ్ పెస్టిసైడ్ షాప్. కొండపాక మండలపరిధిలోని సిర్సనగండ్ల గ్రామంలో ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపును శుక్రవారం మండల వ్యవసాయాధికారి తన విధుల్లో భాగంగా తనిఖీకి వెళ్లారు. అదే సమయంలో విలేకరుల బృందం అటుగా వెళ్తూ, ఓ ఆశ్చర్యకరమైన విషయం గమనించారు. శ్రీనివాస కిరాణం అండ్ జనరల్ స్టోర్ అని అ దుకాణానికి పేరు రాసి ఉంది. కాని అందులో ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్‌తోపాటు పశువులకు, మనుష్యులకు ఇచ్చే వివిధరకాలమందులు, పెయింట్స్, ఎలక్ట్రికల్స్, హార్డ్‌వేర్‌కు సంబంధించిన వస్తువులు ఉండడం గమనార్హం. ఇదిగమనించిన విలేకరులు ముక్కున వేలేసుకున్నారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణను వివరణ కోరగా, ఆషాపు ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా ఫర్టిలైజర్ షాపు పేరుతో అన్నిరకాల గృహోపకరణాలు పెట్టి విక్రయిస్తున్నందుకు షాపు యాజమానికి నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

అనధికారిక మందుల షాపు...
శ్రీనివాస కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ పేరుతో ఆషాపులో వివిధరకాల వ్యాధులకు మనుష్యులు వాడుకునే వివిధరకాల మందులను, పెయిన్ కిల్లర్స్, గ్లూకోజ్ బాటిల్స్, బిపి మందులు, స్టెరాయిడ్స్, యాంటీబయోటిక్స్, చిన్నపిల్లలకు వాడే సిరప్‌లు, టానిక్‌లు, ఆయింట్‌మెంట్లు, పారాసెటమాల్‌తోపాటు వివిధ రకాల మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే దర్జాగా అనధికారికంగా మందుల షాపులో పెట్టి విక్రయిస్తున్నారు. ఈవిషయాన్ని జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.

పశువుల మందులు షాపు నిర్వహణ...
అదే కిరాణాషాపులో పశువులకు వివిధరకాల వ్యాధులు సోకినపుడు ఇచ్చే మందులు, టానిక్‌లు, ఇంజెక్షన్‌లు కూడా విక్రయించడం గమనార్హం. అటు మనుష్యులు వేసుకొనే మందులపై కాని, ఇటు పశువులకు ఇచ్చే మందులపై కాని, ఎలాంటి అర్హతలు, అనుభవం లేకున్నా, దర్జాగా అన్నిరకాల మందులను అమ్ముకుంటూ దండిగా సొమ్ముచేసుకోవడం గమనార్హం. ఈచర్యల వల్ల మనుష్యుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం పొంచి ఉంది కాబట్టి, ఆదుకాణదారునిపై అన్నిశాఖల అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈవిషయంలో గ్రామస్థులను వివరణ కోరగా.. గత 4,5 సంవత్సరాల నుండి ఇదేవిధంగా అన్నిరకాల వస్తువులను ఒకేచోట ఉంచి అమ్ముతున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే ఈవిషయంపై అధికారులు స్పందించాల్సి ఉంది. ఈవిషయ మై జిల్లా ఔషధ నియంత్రణ అధికారిని ఫోన్‌లో వివరణ కోరడానికి ప్రయత్నించగా, వారు అందుబాటులోకి రాలేదు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

జగదేవ్‌పూర్, జూన్ 19, ప్రభాతవార్త:
ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొని తీవ్రగాయాలకుగురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలపరిధిలోని తిమ్మాపూర్‌గ్రామంలో చోటుచేసుకుంది. జగదేవ్‌పూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తిమ్మాపూర్ గ్రామానికిచెందిన బైరి చిన్న ఎల్లాగౌడ్(45) ఈనెల 3వతేదీరాత్రి జగదేవ్‌పూర్‌కువచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా రోడ్డుపై నిర్లక్ష్యంగా పార్క్‌చేసిన ప్యాడీలోడుతో ఉన్న ట్రాక్టర్‌ను వెనుకనుండి ఢీకొన్నాడు. దీంతో అతనికి తీవ్రగాయాలు కాగా, గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రథమచికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం హైద్రాబాద్ కొంపల్లిలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు బైరి జశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

రాహుల్‌గాంధీ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌ను బొందపెట్టిన రేవంత్‌రెడ్డి

-ఐదు సీజన్లలో రూ.29,358కోట్ల రైతుభరోసాకు ఎగనామం
-రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వాలు
-మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
వరంగల్ రాహుల్‌గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ రాహుల్ జన్మదినం రోజే బొందపెట్టారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. జిల్లాకేంద్రంలోని తన క్యాంపుకార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతు పండించిన పంటకు మద్దతుధర అందించడంతోపాటు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి నేడు బోనస్ లేదని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అనాడు ఎంత పంటపండించినా కొంటామనిచెప్పిన కేంద్రం నేడు ఎంత కొనుగోలు చేయమంటే అంతే కొనుగోలు చేస్తామని మాట్లాడడం సరికాదన్నారు. పంటల కొనుగోలులో కాంగ్రెస్‌సర్కార్ చేతులు ఎత్తేసి మోసం చేస్తుందన్నారు. రైతులను మోసం చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ తడిగుడ్డతో రైతుల గొంతుకోస్తుందన్నారు. కేంద్రం ఎంత కొనుగోలు చేయమంటే అంతేపంటను కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులజీవితాలతో చెలగాటం ఆడుతూ చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతుబంధు, రైతుబీమా, బోనస్, యూరియాకు మంగళంపాడిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఎకరాకు రూ.15 వేల రైతు బంధు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిననాటి నుంచి నేటి వరకు 5 సీజన్‌లలో రూ.29వేల358కోట్లు రైతులకు బకాయిపడ్డారని తెలిపారు. రైతుబంధు రైతులకు అందించడంలో సిఎం డ్రామాలు ఆడుతున్నారని ఎకరానికో మీటింగ్ పెడుతున్నారని మండిపడ్డారు. రైతుల పట్ల ఏమాత్రం నమ్మకంలేని విశ్వాసఘాతకమైన కేబినెట్ అన్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అన్ని పంటలను కొనుగోలు చేసి మద్దతుధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర సర్కార్ డీజిల్, పెట్రోల్ ధరలు, ఎరువుల ధరలు పెంచి రైతులపై మోయలేని భారంవేస్తుంది తప్ప, రైతుకు మద్దతుధర మాత్రం పెంచడం లేదన్నారు. యాప్‌లపేరుతో ఆంక్షలుపెట్టి ఎకరాకు రెండేబస్తాల యూరియా ఇవ్వడం సరికాదన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతే ఏప్రభుత్వానికైనా ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, పార్టీనాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, గుండు భూపేష్, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త:
ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్నిజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరుజాబితా ప్రత్యేక సమగ్రసవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈసందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలను పూర్తిచేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బిఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించే వరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికలసంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌కు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలస్థాయిలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని, జిల్లాస్థాయిలోకూడా మరో రెండురోజుల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేశామని, ఇంటింటిసర్వే సందర్భంగా బిఎల్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికలసంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికలవిభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కోసం అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
-పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మెదక్, జూన్ 19, ప్రభాతవార్త:
మెదక్ జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) నిర్వహించనున్న నీట్(యుజి)-2026 పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా పరిధిలో ఏర్పాటుచేసిన ఒకే పరీక్షాకేంద్రం అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.15గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపరీక్షకు మొత్తం 481మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, రవాణా, ఆర్టీసీ, తపాలా, విద్యాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) జారీచేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అడ్మిట్‌కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం మధ్యాహ్నం 1.30గంటలకు ముందుగానే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలని, ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్‌షీట్, హాజరుపట్టికపై సంతకాలు చేయాలని తెలిపారు. పరీక్షాకేంద్రంలో ఎన్‌టిఎ అందించే బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన అభ్యర్థుల అభ్యర్థిత్వం రద్దుచేయబడటంతో పాటు భవిష్యత్ పరీక్షలకు కూడా అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని స్పష్టంచేశారు. అభ్యర్థులు తమ పరీక్షాకేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, సమయానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష కోసం పోలీస్ శాఖ తరపున ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు చేపట్టామని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, డిఎస్పీ ప్రసన్నకుమార్‌తో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

-రైతుల ఖాతాల్లో రూ.1,036కోట్లు జమ
-జిల్లాలో ధాన్యం కొనుగోలు విజయవంతం
-జిల్లా కలెక్టర్ హైమావతి

వివరాలను వెల్లడిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
జిల్లాలో యాసంగి(రబీ) 2025-26 సీజన్‌లో లక్ష్యాన్ని అధిగమించి 5లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యంకొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 97,807 మంది రైతుల నుంచి రూ.1,204 కోట్ల విలువైన ధాన్యం సేకరించి రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.1,036 కోట్లు జమ చేసినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 427 కొనుగోలుకేంద్రాల ద్వారా 5,04,161 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు పూర్తికాగానే మిగిలిన చెల్లింపులు సైతం త్వరగా పూర్తిచేస్తామని వెల్లడించారు. రైతులు ప్రభుత్వ మద్దతుధర పథకం ద్వారా లబ్దిపొందినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 5,04,161 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే రైస్ మిల్లులు, గోదాములకు పూర్తిగా తరలించినట్లు వివరించారు. రైతులు పండించిన ప్రతిగింజకు మద్దతుధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లాలో ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తిచేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు.

మిషన్ భగీరథ నీటి సంరక్షణపై అవగాహన సదస్సు

మునిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:
మునిపల్లి మండలం మొగ్దుంపల్లిగ్రామంలో జల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా అందుతున్న సురక్షిత తాగునీటివినియోగం, నీటిసంరక్షణ, పైపులైన్‌లీకేజీల నివారణ, ప్రతి ఇంటా నీటిని పొదుపుగా వినియోగించాల్సిన అవసరంపై గ్రామస్థులకు అవగాహనసదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని గ్రామీణ నీటిసరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్)శాఖ ఏఈ స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మిషన్ భగీరథద్వారా గ్రామప్రజలకు సేవలందిస్తున్న ఏఈ స్వాతిని మునిపల్లిమండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరళ, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ సర్పంచ్ అశోక్, చంద్రాప్, వీరేశం, షఫీ, ఈశ్వరప్ప, జంషీద్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఫేక్ ఇన్‌స్టాగ్రామ్‌తో ఘరానా మోసం..

-ఇద్దరు యువతులను మోసంచేసిన నమ్మించిన వైనం
-12 లక్షలు, తులం బంగారం కాజేసిన కేటుగాడు
-పోలీసుల అదుపులో నిందితుడు..!

టేక్మాల్, జూన్ 19, ప్రభాతవార్త:
సోషల్‌మీడియాలో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సృష్టించి, అమాయక ఆడపిల్లలను ప్రేమ, పెళ్లి పేరుతో నమ్మించి భారీమోసాలకు పాల్పడిన వైనం మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో వెలుగుచూసింది. సెలబ్రిటీల పేర్లతో నకిలీ ఐడిలు సృష్టించడం లేదా మీస్నేహితుల ఫోటోలను ప్రొఫైల్‌గా పెట్టుకుని డబ్బులు అడగడం లాంటి ఈ స్కామ్‌లు ప్రధానంగా జరుగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ పరిచయంతో ఇద్దరు యువతులను మోసగించి నగదు కాజేసిన సంఘటన మండలంలో కలకలంరేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఐడిలతో అమ్మాయిల నుండి రూ.12లక్షలు దోచుకున్న కేటుగాడు ఈజీమనీ కోసం ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఐడిలతో అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని లక్షలు కొట్టేశాడు ఈ కేటుగాడు. ఇరువురి యువతులనుంచి భారీస్థాయిలో నగదు కొట్టేయడంతో అందులోనుంచి ఒబాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈమేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలం, ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కొండి స్వాతికి ఏడాది క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో రిత్విక్‌రెడ్డి అనే ఐడినుండి ఫాలో రిక్వెస్ట్ వచ్చింది. రిక్వెస్ట్‌ను ఫాలోచేయగా వారిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. సదరువ్యక్తి తాను ఐపిఎస్ ట్రైనింగ్ పూర్తిచేసుకుని వచ్చినవెంటనే పెళ్లిచేసుకుంటానని నమ్మించాడు. ఆ తర్వాత కొన్ని రోజులకు డబ్బులు కావాలన్నాడు. తన స్నేహితుడు ఉప్పరి దుర్గేష్ వస్తాడని, అతనికి డబ్బులు ఇవ్వాలని స్వాతికి చెప్పాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు పలుమార్లు నగదురూపంలో ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.5లక్షలతోపాటు తులం చెవి కమ్మలను దుర్గేష్ అనేవ్యక్తికి అందజేసింది. డబ్బులు తీసుకున్న వ్యక్తినుంచి ఎలాంటి స్పందన లేకపోవడం, ఏడాది దాటినా రాకపోవడంతో అనుమానం వచ్చిన స్వాతి తాను మోసపోయానని గ్రహించింది. అలాగే టేక్మాల్‌మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన 17ఏళ్ల యువతికి కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో సాత్విక్‌రెడ్డి అనే నకిలీ ఐడి నుండి రిక్వెస్ట్‌వచ్చింది. తాను ఎంబిబిఎస్ చదువుతున్నానని చెప్పాడు. సదరు కేటుగాడు ఆమెకు డైమండ్ రింగ్ పంపిస్తున్నానని, దానికి టాక్స్ కట్టాలంటూ నమ్మించాడు. తన స్నేహితుడు దుర్గేష్ వస్తాడని చెప్పి, ఆమెవద్దనుండి కూడా రూ.7లక్షలనగదు, ఒకతులం బంగారు ఉంగరాన్ని తీసుకున్నాడు. కొన్నిరోజుల తర్వాత అతనినుంచి ఎలాంటిస్పందన లేకపోవడంతో అనుమానంవచ్చి పోలీసులను ఆశ్రయించారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక తమగ్రామానికి చెందిన ఉప్పరి దుర్గేష్ అని తేలింది. ఈ మేరకు బాధితురాలు స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎల్లంపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాలకుచెందిన బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని సాత్విక్, రిత్విక్ అనే ఫేక్ ఐడిలతో ఇద్దరు యువతులను మోసం చేసిన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

అనుమానాస్పదంగా బాలుడు మృతి

-విచారణ చేపట్టిన కీసర పోలీసులు

జగదేవ్‌పూర్, జూన్ 19, ప్రభాతవార్త:
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన స్వామి, జ్యోతి దంపతులు మూడేళ్లకుమారుడు హరికృష్ణతోకలిసి కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్నారు. గత నెల 30వ తేదీన హరికృష్ణ ఫిట్స్‌తో మృతిచెందాడని జ్యోతి తనభర్త స్వామికి తెలుపగా, భార్యమాటలు నమ్మిన స్వామి తన కుమారుని మృతదేహాన్ని స్వగ్రామమైన జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కుమారునిమృతిపై స్వామికి అనుమానం రావడంతో కుటుంబసభ్యులతో కలిసి జ్యోతిని నిలదీయగా, తానే తన ప్రియుడు నవీన్‌తో కలిసి కీసరలో బాలుడు హరికృష్ణను హత్యచేసినట్లు ఒప్పుకోగా, స్వామి కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు ఆధారంగా శుక్రవారం తీగుల్‌గ్రామానికి చేరుకొని బాలునిమృతదేహాన్ని వెలికితీసి విచారణ చేపట్టారు. ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నిందితులపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక అవార్డు

అవార్డును అందుకుంటున్న డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు.

జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః ఆరోగ్య రంగంలో సేవలకు గుర్తింపుగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక సంతోక్బా హ్యుమానిటేరియన్ అవార్డు 2026 దక్కింది. శ్రీ రామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని గుజరాత్‌లో జరిగిన ఒక వేడుకలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ వ్యక్తిగతంగా తాను నమ్మిన సేవ, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. నాణ్యమైన కంటి సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన ఎందరో వ్యక్తులు, సంస్థల తరపున తాను ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇరవై ఏళ్లుగా సంతోక్బా హ్యుమానిటేరియన్ అవార్డును అందుకున్న వారిలో రతన్ టాటా, 14వ దలైలామా, డాక్టర్ సుధా మూర్తి, డాక్టర్ సైరస్ పూనావాలా, శివ్ నాడార్, డాక్టర్ అభయ్ బ్యాంగ్, డాక్టర్ రాణి బ్యాంగ్, డాక్టర్ వర్గీస్ కురియన్, కైలాష్ సత్యార్థి, ఏఎస్ కిరణ్ కుమార్ ప్రముఖులు ఉన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారుల అక్షరాభ్యాసం

పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు.

జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః రహమత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట పేరుతో పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార టోపీలను ఏర్పాటుచేశారు. ర్యాలీ అనంతరం చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, ఉపాధ్యాయులు కలిసి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వేదవతి, కళ్యాణి, మౌనిక, ఆయ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అంతకముందు అంగన్‌వాడీ టీచర్లు నేరుగా ఇంటింటికి తిరిగి పిల్లలను అంగన్‌వాడీకి పంపిచాలని కోరారు.

పోలీసులు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి

సదస్సులో ప్రసంగిస్తున్న డీసీపీ రక్షితా కృష్ణమూర్తి

ముషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: పోలీసులు ఉద్యోగ బాధ్యతలతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సికింద్రాబాద్ డీసీపీ రక్షితా కృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం దోమలగూడలోని రామకృష్ణమఠంలో హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ ఆదేశాల మేరకు పోలీసులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, శారీరక ధృఢత్వంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై డీసీపీ పోలీసులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి అనే అంశంపై సూచనలు చేశారు. పోలీసులు ఫిట్‌నెస్ కోసం ఐదు గోల్డెన్ రూల్స్‌ను పాటించాలని, టైం ప్రకారం ఆహారం తీసుకోవాలని, తీసుకునే ఆహారంలో పచ్చి కూరగాయలు, పండ్లు తప్పకుండా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కండరాల పుష్టికి ఉపయోగపడే ప్రొటీన్‌లు ఆహారంలో ఉండాలని, సాల్ట్, సుగర్‌కు సంబంధించిన పదార్థాలు తక్కువగా తీసుకుంటూ, మంచి నీరు ఎక్కువగా తాగుతూ ఉండాలని సూచించారు. పోలీసులు తమ వృత్తిలో ఎప్పుడూ వత్తిడికి గురవుతూ ఉంటారని, అయినప్పటికీ ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాయామంకు సమయం కేటాయిస్తూ, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నుంచి స్నేహ మరియు ఇతర సిబ్బంది పోలీసులకు ఆహార విషయంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సయ్య, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, గాంధీనగర్, దోమలగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులు గజారోహణ స్థాయికి ఎదగాలి

-తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

డా. కె.వి.రమణాచారి సత్కరిస్తున్న మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళాకారులు జీవిఎస్.రాజు, మల్లంరమేష్, చొక్కాపు తదితర ప్రముఖులు

నాంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : సాంస్కృతికరంగంలో కనీవిని ఎరుగని చరిత్రను సృష్టించి గజారోహణ సత్కారాన్ని పొందిన మహనీయుడు డా. నేరెళ్ళ వేణుమాధవ్ వేసిన మార్గంలో పయనించి ఆయన్ను స్ఫూర్తిగా కళాకారులు గజారోహణ స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. 2009లో తిరుమలలో నేరెళ్ళ వేణుమాధవ్‌ను అధికారికంగా ఏనుగుపై ఊరేగించిన విషయాన్ని ఉటంకించారు. వేణుమాధవ్ వర్ధంతి సందర్భంగా రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో మిమిక్రీ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కళారత్న జీవిఎస్.రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి విశిష్ట అతిథు లు మిమిక్రీ ప్రముఖ కళాకారులు చొక్కాపు వెంకటరమణ, మల్లం రమేష్, భవిరి శివ, జితేంద్ర, రాంబాబు, వీరబాబు, కాపర్తి నరేష్, సందీప్, హనుమంతరావు, నారాయణ, రాంమోహన్, యామిని మధుసూదన్, మెజీషియన్లు రఘుబాబు, ప్రదీప్, కృష్ణమోహన్‌రావు తదితరులతో కలిసి వేణుమాధవ్ లఘు విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళుర్పించి ప్రసంగించారు. 1981లో మొదలైన మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ ఫెస్టివల్‌ను రమణాచారి గుర్తుచేస్తూ నేటికీ ఆ విధానాన్ని కొనసాగించడం హర్షదాయకమన్నారు. జీవిఎస్.రాజు అధ్యక్షోపన్యాసంలో గురుదేవులు వేణుమాధవ్ సహనాన్ని, సాధనను కళాకారులు అలవరుచుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు డా. కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

దివ్యాంగ విద్యార్థులతో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మిరియాల ప్రీతం

భవిష్యత్ దేశ ప్రధాని రాహుల్‌గాంధీయే..

కంటోన్మెంట్ పరిధిలో..

కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త: దేశ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గణేష్ దేవాలయం చైర్మన్ అరవిందనయాదవన, కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్, రాజేష్ యాదవ్, ధనలక్ష్మి, ముప్పిడి మధుకర్, దుద్దు సత్య నారా యణ, బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

హోలియా పాఠశాలలో

గన్‌ఫౌండ్రి, జూన్ 19ప్రభాతవార్త: రాహుల్‌గాంధీ జన్మదినం కావడంతో చారిత్రాత్మకమైన గన్‌ఫౌండ్రిలోని హోలియా పాఠశాలలోనిర్వహించడం జరిగిందన్నారు. ముందుకుగా రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌తో కలిసి మంత్రి పొన్నంప్రభాకర్ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి డివిజన్‌లో

పేట్ బషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొంపల్లి డివిజన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కందడి సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్కల ఉపేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ నాయకత్వం వహించారు. ముఖ్య అతిథులుగా మేడ్చల్ డీసీసీ ప్రధాన కార్యదర్శులు బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిమ్మీ దేవేందర్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ సోషల్ మీడియా ప్రతినిధి కావలి నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల కృష్ణ, అశోక్ రెడ్డి, అంజి ముదిరాజ్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఖదీర్ బాయ్, లక్ష్మీపతి రాజు, సందీప్, శ్రీనివాస్, రాములు, నిజాం, నజీర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఆశ్రయ్-ఆకృతి పాఠశాలలో

జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః శ్రీనగర్‌కాలనీలోని ఆశ్రయ్-ఆకృతి పాఠశాలలోని దివ్యాంగ్ విద్యార్థుల మధ్య కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రన్సిపల్ సారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రగడ్డ డివిజన్ హేమావతినగర్‌లో నిర్వహించిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.

సికింద్రాబాద్ పరిధిలో..

సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని డీసీసీ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. అనంతరం జీరాలోని దివ్యాంగుల సంరక్షణ కేంద్రంలో సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సికింద్రాబాద్ డీసీసీ పరిధిలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపారు. సికింద్రాబాద్ డిసిసి పరిధిలో 30 చోట్ల రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలను నిర్వహించారు.

కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో

శేరిలింగంపల్లి, జూన్19 ప్రభాతవార్త : భవిష్యత్ దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీయే కాబోతున్నారని, దేశ యువతకు స్ఫూర్తిదాయకమైన నాయకుడని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మిరియాల ప్రీతం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ యువజన నేత మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న జిల్లా వైద్యాదికారి చంద్రకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరదేశీ నాయుడు, విష్ణుమూర్తి, శ్రీను, చలం, కృష్ణమూర్తి, రామాంజనేయులు, త్రిలోచ పాల్గొన్నారు.

జనప్రియనగర్‌లో ప్రారంభోత్సవానికి ముస్తాబైన రామాంజనేయ త్రికుటాలయం

యూసుఫ్‌గూడ, 19 జూన్, ప్రభాతవార్త : గాయిత్రి నగర్ డివిజన్ పరిధిలోని జనప్రియానగర్‌లో శ్రీ రామాంజనేయ త్రికుటాలయం ప్రారంభోత్సవ వేడుకలను ఈ నెల 20 శనివారం నుంచి 24వ తేదీ బుధవారం వరకు అంగరంగా వైభవంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు ఆలయ ప్రారంభోత్సవంలో డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పారాశ్రీ గురువు, సావిత్రి పీఠం పరపూజ్య అష్టోత్తర శత శ్రీ శంకరాత్మానంద సరస్వతీస్వామిలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నాలుగు రోజులపాటు విశేష పూజలు మహా యాగాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సంక్షేమ సంఘాలు దాతలు, రాజకీయ నాయకులు పాల్గొననున్నారు.

20వ తేదీ శనివారం సాయంత్రం నూతన విగ్రహాల గ్రామోత్సవం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా ఆలయ కమిటి సభ్యులు తగు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇప్పటికే ఆలయాన్ని వి ద్యుత్ అంతకరణలతో దేదిప్యమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండమ్ శ్రీనివాసరెడ్డి, సలహాదా రులు పవన్‌కుమార్ పాటక్, గౌరవ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, కార్యనిర్వాహణ అధ్యక్షులు నాగరాజు, దేవాలయ చైర్మన్ కొండమ్ ఆదిరెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులు సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆదినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల సాయిరామ్, వైస్ చైర్మన్ తిరుపతిరావు, ఉపాధ్యక్షులు బండి పరుశురామ్, రాగిరెడ్డి, తోకల రాములు, కార్యని ర్వాహణ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, కోశాధికారి మురళి, ఉప కోశాధికారి జంగయ్యగౌడ్, ఉపాధ్యక్షులు నితిన్ నాకోడ్, కోశాధికారి మోహన్, ఉపప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఎంవిబిఆర్‌వై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, జూన్ 19, ప్రభాతవార్త జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలు ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారంజీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో ప్రాంతీయ ఉపాధి కార్యాలయం, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎంవీబీఆర్‌వై లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగ జీవితాన్ని ప్రారంభిస్తున్న యువతకు ప్రారంభ దశలో ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ఫస్ట్ టైమ్ ఉద్యోగులకు రూ.15,000 వరకు ఒకేసారి ప్రోత్సాహక నగదు అందించడం ఈ పథకం ప్రత్యేకత అని పేర్కొన్నారు. అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఉపాధి సృష్టిని వేగవంతం చేయడంతో పాటు దేశంలో అధికారిక ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ జోన్‌తో కలిపి ఈ పథకం ద్వారా 242 మంది యజమానులు సుమారు రూ.2.39 కోట్ల ప్రోత్సాహకాలు పొందగా, 9,841 మంది ఉద్యోగులు సుమారు రూ.5.29 కోట్ల ప్రయోజనాలు పొందినట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ సురేందర్ కుమార్, పీఎఫ్ ఉప కమిషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, ఎస్ఐసీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్, జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సాయి కిషోర్, అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా : ఎంపి వేం నరేందర్‌రెడ్డి

ఎంపి వేం నరేందర్‌రెడ్డికి వివోఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న మొగుళ్ళ రాజిరెడ్డి

హైదరాబాద్ జూన్ 19 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వివోఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ప్రభుత్వ ముఖ్య సలహాదారు, రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం గచ్చిబౌలి, రోలింగ్ హిల్స్‌లోని వేం నరేందర్‌రెడ్డి నివాసంలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, ఐకేపి వివోఏ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో వివోఏ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అన్ని జిల్లాల అధ్యక్షులతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివోఏ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వెం నరేందర్‌రెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఐకేపి వివోఏలకు సమాన పనికి సమాన వేతనంగా నెలకు రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, భీమా, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు, ఉద్యోగ భద్రతతోపాటు ఎఫ్.టి.ఈ వంటివి అందజేయాలని మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు. వెం నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ దాన కిషోర్‌ల దృష్టికి తీసుకెళ్లి వీరి సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసాయినాధుని 16వ వార్షికోత్సవాలు



నేతాజీనగర్‌లో శ్రీసాయినాధునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు,

శేరిలింగంపల్లి, జూన్19 ప్రభాతవార్త గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, గుల్‌మోహర్ పార్క్ శ్రీసాయిబృందావన క్షేత్రంలో శ్రీ సాయినాధుని 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ నిర్వహించారు. అమృత పతాంజలి యోగ గురు గారెల వెంకటేష్, అమృతముదిరాజ్ కుటుంబ సభ్యులు, మరో నలుగురు దాతల సహకారంతో భక్తులకు అన్నదాన సమారాధన కారయక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్‌యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్రశర్మలు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాలనీలోని భక్తులందరూ సహ కుటుంబ సమేతంగా శ్రీ గురుదత్త సద్గురు సాయినాధుని దర్శించుకున్నారని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ తెలిపారు. సాయినాధుని దయతో ఈఏడాది వర్షాలు సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, నెహ్రూ నగర్ శ్రీకాంత్, నరసింహ, నాందేవ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ శెక్రటరీ సిరిపురం హరికృష్ణ, నారాయణ, మహిళ సంఘం చిట్టెమ్మలాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటి రాజకీయ నేతలను ఆదర్శంగా తీసుకోవాలి



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ నిరుపేదల షెల్టర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న అభిషేక్.

బేగంపేట జూన్ 19, ప్రభాతవార్త : నాటి తరం రాజకీయ నాయకులను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ అడపా అన్నారు. శుక్రవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బేగంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కల్సి బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ లోని నిరుపేదల షెల్టర్‌కు వచ్చి అక్కడ ఉన్న వారితో కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఎంతో ముందు చూపు కలిగిన రాజకీయ నేతని, ముష్కరుల చేతిలో ఆయన ప్రాణాలు కోల్పోవడం నేటికీ కాంగ్రెస్ సభ్యులలో బాధను మిగిల్చిందన్నారు. ఆయన ప్రధానిగా ఆనాడే సాఫ్ట్‌వేర్ రంగానికి ఎంతో భవిష్యత్ ఉంటుందని వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌస్, సలీం, మునీర్‌ఖాన్, నసీరుద్దీన్ (అద్దు), సాయిబాబా, శంకర్, అయ్యూబ్, అజ్మల్, మాజిద్, అప్సర్, సురేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర వెలకట్టలేనిది : మధుసూదనాచారి

ఉద్యోగ సంఘాల ప్రతినిధులను సత్కరిస్తున్న శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, కొల్లేటి దామోదర్ గుప్తా, గాయని ఆమని

చిక్కడపల్లి జూన్ 19 (ప్రభాతవార్త) : ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా, టీఎన్‌జీవోస్ , టీజీవోస్ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందన సత్కార కార్యక్రమం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శృతిలయ ఫౌండేషన్ మరియు సీల్వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్త అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా సిరికొండ మధుసూదనాచారి సత్కరించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యోగ సంఘాలు పోషించిన కీలక పాత్రను ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో టీఎన్‌జీవోస్ , టీజీవోస్ కార్యవర్గ సభ్యుల బాధ్యత పెరిగిందని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, శృతిలయ చైర్మన్ డాక్టర్ బొక్క భీం రెడ్డి, స్థాపక కార్యదర్శి, ప్రాముఖ్య గాయని ఆమని, ఉద్యోగ సంఘాల నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు, ఎస్.ఎం. హుస్సేన్ ముజీబ్, బి. శ్యామ్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, పారిశ్రామికవేత్త కే.భీమరాజు, కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహమ్మద్ రఫీ, కుసుమ భోగరాజు, ఎం.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

రాజీవ్‌గాంధీనగర్‌లోని అగన్వాడి కేంద్రంలో చిన్నారులకు నోట్‌బుక్కులను పంపిణీ చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్.

యూసుఫ్‌గూడ, 19 జూన్, ప్రభాతవార్త : చిన్న నాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినప్పుడే భవిష్యత్‌లో రాణించగలుగుతారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో అగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు స్లేట్స్, నోట్‌బుక్కులను తన సొంత ఖర్చులతో అందజేశారు. పాఠశాలలు మొదలైన సందర్భంగా వారికి అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా స్కూల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బర్కత్ అలీ, షఫియుద్దీన్, నజీర్, పనీర్, రవి, సురేష్, సంగం, నరసింహయాదవ్ పాల్గొన్నారు.

బోయిన భాస్కర్ కవిత్వం సందిగ్ధం ఆవిష్కరణ



సందిగ్ధం కవితా సంపుటి ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: ప్రముఖ కవి, రచయిత బోయిన భాస్కర్ రచించిన సందిగ్ధం కవితా సంపుటి ఆవిష్కరణ శుక్రవారం పద్మారావునగర్‌లో జరిగింది. స్కై కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో వెలువరించిన ఈ సంపుటిని ప్రముఖ సినీ గేయకవి, రచయిత మోనశ్రీ మల్లిక్ ముఖ్య అతిథి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోనశ్రీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సు కలిగిన రచనలు చేస్తున్న భాస్కర్ అభినందనీయులన్నారు. వారు మరిన్ని పుస్తకాలను వెలువరించి సమాజ చైతన్యంలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. అనంతరం భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : అరవింద్ కుమార్ యాదవ్

చిక్కడపల్లి జూన్ 19 (ప్రభాతవార్త) : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అరవింద్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బింగి సాయికిర్త్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను ఎం.అరవింద్ కుమార్ పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మారిశెట్టి నర్సింగ్ రావు, గుర్రం శంకర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యావకాశాలు

ఒప్పంద పత్రాలపై కరస్పాండెంట్ డాక్టర్ . సరోజా వివేక్ , ఎన్ఏ ఆర్ఏ జపాన్ హబ్ సహ వ్యవస్థాపకురాలు నాగనాథ్ సంతకాల చేసిన దృశ్యం

చిక్కడపల్లి జూన్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా చూడాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తపైనే ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ ఒప్పంద పత్రాలపై కరస్పాండెంట్ డాక్టర్ . సరోజా వివేక్ , ఎన్ఏ ఆర్ఏ జపాన్ హబ్ సహ వ్యవస్థాపకురాలు నాగనాథ్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వి ద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన అవకాశాలను అందించడమే కాకుండా, రెండు దేశాల మధ్య విద్యా సంబంధాలను, విద్యార్థులకు జపనీస్ భాష బోధన, విద్యార్థులకు జపనీస్ భాషా బోధన. సంస్కృతుల పరిచయం, జపాన్ పని సంస్కృతి , నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించడం, శాస్త్ర సాంకేతికత, ఆవిష్కరణలు, వారసత్వ అంశాలపై సంయుక్త సదసులు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల నిర్వహణ. కొత్త పుంతలు తొక్కిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ యాదగిరి, నోడ ల్ ఆఫీసర్ ప్రొఫె సర్ గంటి కృష్ణ శర్మ, జపాన్ హబ్ వ్యవ స్థాపకులు రామభద్ర పాల్గొన్నారు.

మొహర్రం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

: చార్మినార్ జోన్ డిసిపి ఖరే కిరణ్ ప్రభాకర్

చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త : మొహర్రం సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చార్మినార్ జోన్ డిసిపి ఖరే కిరణ్ ప్రభాక ర్ తెలిపారు. పాతబస్తీలోని సంజేరా ఫంక్షన్‌లో గురవారం రాత్రి దక్షిణ మండలం శాంతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం ఊరేగింపును పురస్కరించుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ గట్టి బందో బస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.

డాక్టర్ గురువారెడ్డి, మరో వైద్యుడుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః ప్రముక ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ గురువారెడ్డితో పా టు మరో వైద్యుడు పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం... అమీర్‌పేటకు చెందిన డాక్టర్ సుధీర్ దారా, జూబ్లీ హిల్స్‌లోని ఎపియోన్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ యజ మాని. కాగా బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ ఎ.వి. గురువరెడ్డి, కూకట్‌పల్లిలోని ల్యాండ్‌మార్క్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ కె. సుధీర్ రెడ్డి తనను నిరంతరం వేధిస్తున్నారని సుధీర్ దారా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనను మోసగాడు, చీటర్ గా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారం చేశారని, దీంతో తన వృత్తిపరమైన ప్రతిష్ఠ దెబ్బతినడంతో పాటు వైద్య సేవలపై ప్రతికూల ప్రభావం పడిందన్నారు. ఈ ప్రచారం కారణంగా తన క్లినిక్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, సిబ్బంది, రోగులను భయభ్రాంతులకు గురి చేశారని, తనపై భౌతిక దాడికి కూడా ప్రయత్నించారని, దీంతో డయల్100కు సమాచారం ఇచ్చానన్నారు. తాను ఎస్సీ వర్గానికి చెందినం దునే లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలకు పాల్పడ్డారని, తమ ప్ర భావాన్ని ఉపయోగించి తన వైద్య వృత్తికి ఆటంకం కలిగి స్తున్నారని, ఈ ఘటనలతో తనకు, కుటుంబ సభ్యులకు, క్లిని క్ సిబ్బందికి భద్రతాపరమైన ఆందోళనలు ఏర్పడ్డాయని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(1)(ఆర్), 3(1)(ఎస్), 3(1)(యూ) సెక్షన్లతో పాటు బీఎన్ఎస్‌లో ని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S No. 439 of 2022
(Old OS No. 03 of 2020 XVI ADJ AT :: MALKAJGIRI)

Between:
Late Sri S.Padma Reddy through LR's & 2 others
......Plaintiffs
AND
The Joint Collector, Medchal Mandal, MM Dist., & others
.....Defendants

To,
D15) Madhavaneni Prakash Rao, S/o.Rama Rao, R/o.13-72/1,Gandhi Nagar Siddipet, Siddipet District, Telangana -502103.
....Defendants

Whereas the **above mentioned plaintiffs** have instituted a suit against you for **Declaration of Title.** You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **21th July 2026 at 10-30 O' clock**, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.

Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.

GIVEN under my hand seal of this court this 15th Day of June 2026.

Sd/- M.KANAKADURGA,
Advocate
H.No19-4, Niharika Nivas, Gautam Nagar Road, Near Rail Gate, Malkajgiri Medchal-Malkajgiri Dist 500 047
Cell No. 9030484458

ఉత్సవాలలో పాల్గొన్న హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:
సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని ఎల్లాయిపల్లి మదిర కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, మెరుగు మహేష్, రామస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

మునిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన మునిపల్లి ఆదర్శ పాఠశాలలో హెచ్‌బిటి (ఇంగ్లీష్) పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికా తెలిపారు. బిఎస్సీ, బికాంతో పాటు బిఎడ్ ఇంగ్లీష్‌లో మెథడాలజీ విద్యార్హత కల్గి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువ పత్రాలతో మోడల్ స్కూల్ ను సంప్రదించాలన్నారు.

పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించండి

-కలెక్టర్, రిజిస్టార్‌కు వినపత్రం సమర్పించిన మాజీ కౌన్సిలర్

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ కౌన్సిలర్

జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పట్టణంలోని రాచన్నపేట 27 వ వార్డులోని కొన్ని ప్రాంతాల తో పాటు ఇతర ప్రాంతాల్లో భారీగాపెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించాలని మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ ఆధ్వర్యంలో ఆయావార్డులకుచెందిన నాయకులతో కలిసి శుక్రవారం సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా రిజిస్టార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నామ రవికిరణ్ మాట్లాడుతూ పట్టణంలోని కాన్ మహిళా నాల్సబ్ మహిళ బాబు మోహన్ కాలనీ శివాలయం రోడ్ రాచన్నపేట తదితర ప్రాంతాలలో భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను మార్కెట్ విలువ 40,000 వరకు పెంచాలని , ఈ కాలనీలో ఎక్కువగా పేద మధ్యతరగతి ప్రజలు నిర్వహించే స్లం ఏరియా ప్రాంతాలుగా ఉన్నాయని ఇక్కడ ప్రజలు పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను భరించే పరిస్థితుల్లో లేరని వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దాబాలలో మద్యం సేవిస్తే చర్యలు

-ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి

దాబాను తనిఖీచేస్తున్న ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి, పోలీసులు

నర్సాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:
దాబాలలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తప్పవని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం రాత్రి నర్సాపూర్ పట్టణంలోని పలు దాబాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని దాబాలలో మద్యం సేవించేందుకు అనుమతి లేదన్నారు. అయినప్పటికీ ఎవరైనా దాబాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు దాబాల యజమానులు అప్రమత్తంగా ఉండి మద్యం తీసుకుని సేవించరాదని సూచించాలన్నారు. ఈ తనిఖీల్లో పోలీసులు ఉన్నారు.

వీరభద్రస్వామి దేవస్థానంలో వేలంపాటలు

గుమ్మడిదల, జూన్ 19, ప్రభాతవార్త:
బొంతపల్లి వీరన్నగూడెం శ్రీవీరభద్రస్వామి దేవస్థానంలో ఆలయ ఆదాయ వనరులకు సంబంధించిన టెండర్లనిర్వహణ గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. వేలంపాటలో కొబ్బరికాయల కాంట్రాక్టును కట్టెనుక గూడెంకు చెందిన పి. వెంకటేష్ రూ. 6,85,000లకు దక్కించుకున్నారు. అమ్మవారి చీరల టెండర్‌ను బొంతపల్లికి చెందిన ఆర్. పోచయ్య రూ. 2,70,000లకు పొందారు. అలాగే ఆలయానికిచెందిన 21ఎకరాల భూమి కౌలు హక్కులను బొంతపల్లికి చెందిన కె. ప్రవీణ్ రూ. 4,65,000లకు దక్కించుకున్నారు. ఈ టెండర్ ప్రక్రియను ఆలయ కార్యనిర్వహణ అధికారి రామ బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యవేక్షకులుగా సారా శ్రీనివాస్, చాకరి మెట్ల ఈవో వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మాజీధర్మకర్తలు, కౌన్సిలరు చక్రపాణి పాల్గొన్నారు, నాయకులు హుస్సేన్, చప్పుడి మహేష్, ఎస్. కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఆలయకమిటీ చైర్మన్ సద్ది విజయ భాస్కర్‌రెడ్డి, వేణు, అలాగే ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, ఆలయ పర్యవేక్షకుడు సోమయ్య, సీనియర్ అసిస్టెంట్ రవీంద్రమూర్తితో పాటు గ్రామపెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో టెండర్ ప్రక్రియను వీక్షించారు.

పోతంశెట్టిపల్లె ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాజు

కొల్చారం, జూన్ 19, ప్రభాతవార్త:
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతంశెట్టిపల్లెను జిల్లా విద్యాధికారి రాజు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతులు, బోధనఅభ్యాస కార్యక్రమాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. ఉమారాణి, ఉపాధ్యాయులు సంగయ్య, మాధుకర్, సిద్ధిరాములు, పోచయ్య, తులసి, శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు. అలాగే మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, రాములు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవంలో మాదిరి పృథ్వీరాజ్

గుమ్మడిదల, జూన్ 19 ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు మాదిరి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సంఘ ప్రతినిధులు, పెద్దలను అభినందించారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, యువత ప్రగతికి ఇటువంటి సంఘ భవనాలు కేంద్ర బిందువులుగా నిలవాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.

యోగాదినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో ఈనెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినో త్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో ఈ నెల 21న ఉదయం 6గంటలకు అంతర్జాతీయ యోగకార్యక్రమంలో వెయ్యిమందికిపైగా పాల్గొం టారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ యోగ మ్యాట్లు, తాగునీటి వసతి, స్టేజ్ తదితర ఏర్పాట్లుచేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసి యోగా గొప్పదనం తెలిజేయలన్నారు. యోగ అభ్యసనం ద్వారా ఆరోగ్యంగా జీవించేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ సదానందం, ఆయుష్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

నీట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-అభ్యర్థులు మార్గదర్శకాలను పాటించాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త:
జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యుజి)-2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాపరిధిలో ఏర్పాటుచేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయనవెల్లడించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధితశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) జారీచేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు వెంటతీసుకురావాల్సినవి: ఎన్‌టిఎ వెబ్‌సైట్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్‌కార్డు, ఆధార్‌కార్డు/పాన్‌కార్డు/పాస్‌పోర్ట్/స్టూడెంట్‌ఐడి వంటి ఒరిజినల్‌ఫోటో గుర్తింపు కార్డు, రెండుపాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, ఒకపోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో, పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే. పాటించాల్సిన సూచనలు: అడ్మిట్‌కార్డులో పేర్కొ న్న గేట్‌క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు)కంటే ముందుగానే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలి. నిషేధిత వస్తువులు: స్వంత పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, రుమాలు, మొబైల్ ఫోన్, గడియారం, బెల్ట్, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షాకేంద్రంలోకి అనుమతించరు. నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి, అభ్యర్థిత్వం (కాండిడేచర్) రద్దు చేయబడటంతోపాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకుకూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. నీట్-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

-నెల్లూరుగ్రామంలో వివిధ అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, జూన్ 19, ప్రభాతవార్త:
వెల్దుర్తి. ప్రభాతవార్త మండలం లోని నెల్లూరు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు నెల్లూరులోని పిట్టలవాడలో సిసి రోడ్డు. పాఠశాల ప్రహరీ గోడలకు పూర్తి చేయడం జరిగినదన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం కేంద్రమైన వెల్దుర్తి. తో పాటు ఇతర గ్రామాలకు మహిళా గ్రామైక సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నారని అన్నారు. ప్రస్తుతం యూరియా యాప్ ను పెట్టడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి సర్పంచ్ రంగారెడ్డి . నాయకులు మోహన్ రెడ్డి రమేష్ చంద్ర గుప్ అశోక్ గౌడ్ మైపాల్ రెడ్డి శేఖర్ దాసు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మదేవి ఆలయ వార్షికోత్సవాలు

-వార్షికోత్సవాలకు హాజరైన ప్రముఖులు
-కన్నులపండువగా రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం

ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీ రఘునందన్ రావు తదితరులు

నర్సాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:
నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మదేవి 15వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవాలకు ప్రముఖులు హాజరయ్యారు. నర్సాపూర్ పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మదేవి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీరేణుక ఎల్లమ్మ జమదిగ్నిల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ఈసందర్భంగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, రుత్విగ్వారణము, ధ్వజారోహణము, వాస్తుపూజ, మంటపారాధన, అమ్మవారికి జలాభిషేకం వంటి పూజాకార్యక్రమాలు జరగగాచ మధ్యాహ్నం శ్రీరేణుక ఎల్లమ్మదేవి జమదగ్నిల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...

ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉత్సవాలకు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే సునీతరెడ్డి, జిల్లా గ్రంథాలయాలసంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్‌లు వేరువేరుగా ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఆవరణలో ఎంపీ రఘునందన్‌రావు మొక్కలు నాటారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని రథంపై పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపులో భక్తుల కోలాహలంతో, నృత్యాలతో ఉత్సాహంతో నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపూర్ గౌడసంఘం సభ్యులు పాపగారి యాదాగౌడ్, డి. అశోక్‌గౌడ్, ఏ. వెంకటేష్‌గౌడ్, ఏ. బిక్షపతిగౌడ్, కె. లక్ష్మీనారాయణ గౌడ్, డి. సత్యంగౌడ్, పి. సత్యనారాయణగౌడ్, ఏ, శ్రీనివాస్‌గౌడ్, డి. ఆంజనేయులుగౌడ్, పాపగారి రమేష్‌గౌడ్, రామకృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.

బోరు మోటారు పనులకు భూమి పూజ చేసిన మంత్రి, మాజీ ఎమ్మెల్యే

సిద్దిపేట అర్బన్, జూన్ 19, ప్రభాతవార్త:
సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో శుక్రవారం ఎంఎస్ఎస్ఓ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బోరుమోటారు పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావులు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వార్డుప్రజలు మంత్రికి, హన్మంతరావుకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏసభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, ఏఎంసి చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్‌యాదవు, నాయకులు చొప్పదండి చంద్రశేఖర్, సాకి అనంద్, పయ్యావుల ఎల్లం, అలకుంట మహేందర్, మెరుగు రాజు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ మహారేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని మంత్రి వివేక్, మైనంపల్లి హన్మంతరావులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. లింగారెడ్డిపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాహుల్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి వివేక్. మైనంపల్లి హన్మంతరావు

బీఎల్ఓ, బీఎల్ఏలకు అవగాహన కార్యక్రమం

మొగుడంపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:
మొగుడంపల్లి మండలకేంద్రంలో బీఎల్ఓలు, బీఎల్ఏలుకు అవగాహన కార్యక్రమం నేడు శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్థానిక రైతువేదికలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, కచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితా సవరణపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చంద్రశేఖర్‌రెడ్డి

సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:
పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోసాయిపల్లిలో ఎలుక రేణుక నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. అర్హులైన ప్రతి ఒక్కరరికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు గుణపాఠం తప్పదు

విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, జూన్ 19, ప్రభాతవార్త:
సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు మెచ్చిన మచ్చ లేని నాయకుడు హరీష్‌రావునుఓడించడం ఎవరి వల్లా సాధ్యం కాదని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి తన పదవిపై ఉన్న అనిశ్చితి, భయాందోళనలతోనే సిద్దిపేటలో హరీష్‌రావు ఓటమిపై అర్థం, పర్థం లేని వ్యాఖ్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్‌రావుపై ప్రజలకు ఉన్న అభిమానానికి కొలమానం లేదని ఆయన ఓటమిపై మాట్లాడడం వాస్తవాలకు దూరమని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయలేక సర్కార్ చేతులెత్తేసిందన్నారు. రైతులను మోసం చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. యూరియాను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ సర్కార్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, కీసర పాపయ్య, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, మన్నె అనంద్, పిట్ల ప్రేమ్, రాజశేఖర్‌రెడ్డి, భాను, ఎదుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి

-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాజయ్య

కొండాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:
కొండాపూర్ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాజయ్య అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోగులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి డాక్టర్లు సకాలంలో రోగులకు అందుబాటులో ఉండాలి స్థితి అవస్థలో ఉన్న హాస్పటల్‌ను వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. వివిధ గ్రామాల నుండి వస్తున్నా రోగులకు హాస్పటల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అదేవిదంగా హాస్పటల్ ప్రహరీ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి గ్రామంలో వాటర్ ట్యాంకులు బ్లీజింగ్ పౌడర్ వేసి శుభ్రపరిచే విధంగా ప్రాథమిక ఆరోగ్య సెంటర్ ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు ప్రతి గ్రామంలో హెల్త్ సెంట్రల్ ద్వారా ప్రతి రోగికి టీకాలు కావలసిన వైద్య సేవలు అందుబాటులో ఉంచి ప్రజలను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బాబురావు ఆసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

-సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జూన్ 19, ప్రభాతవార్త:
మున్సిపల్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 26వేలుగా నిర్ణయించి చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. రవీందర్‌చారి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నానిర్వహించి, అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 వేల మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమిస్తున్న పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, అటెండర్లు, పరిశుద్ధ కార్మికులను ప్రభుత్వం వెంటనే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, మహేష్, వీరేశం, నరసింహ, సాయి, మల్లేష్, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు తాత్కాలికంగా నిలిపివేత

మొగుడంపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:
జహీరాబాద్, మొగుడంపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 12న జారీ చేసిన నియామక ఉత్తర్వులను తదుపరి ఆదేశాలు వెలువడే వరకు తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మండల అధ్యక్షుల నియామకాలకు సంబంధించి పునఃసమీక్ష అనంతరం త్వరలోనే కొత్త ఉత్తర్వులు జారీచేసి సంబంధిత నాయకులకు సమాచారం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్‌రావు అధికారిక ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో ఆయామండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చ నెలకొంది.

ప్రజా ఉద్యమాల బలోపేతమే సిపిఐ పార్టీ లక్ష్యం

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ

సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:
దేశ ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రజల సొమ్మును ఆధాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజలను నమ్మించి గొంతు కోస్తుండగా, ప్రజా ఉద్యమాలతో మోడికి గుణపాఠం చెబుతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల కౌన్సిల్ సభ్యుల రాజకీయ శిక్షణ శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానందరెడ్డి సిపిఐ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా, పార్టీ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్య పద్మ హాజరైనారు. కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మెదక్ జిల్లా కార్యదర్శి ఖాలిక్, సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రెహ్మాన్, ఆనంద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొమ్ముల భాస్కర్, నాయకులు యెడల వనేశ్, జెరిపోతుల జనార్ధన్, పిల్లి రజిని, స్వర్గం రాజేశం, శివలింగు కృష్ణ, బన్సీలాల్, నర్సింహారెడ్డి, రుపేష్, మధు, నరేష్, రంగారెడ్డి, రాజు, గోపి, చంద్రం, వెంకటరాములు, అశోక్, నర్సింలు, రాజాగౌడ్, మహేష్, శ్రవణ్, మహిళా నాయకులు లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
-శ్రీసాయినగర్ కాలనీలో ఎస్వీఎస్టి అపార్ట్‌మెంట్‌లో సొంతనిధులతో బోరు, స్వాగతతోరణం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులసంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, భవన నిర్మాణరంగం కార్మికులసంఘం కోసం అతిత్వరలోనే స్థలంకేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమపథకాల్లోనూ తగుప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అసోసియేషన్ తరపున ప్రతికార్మికుడు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములు గౌడ్, నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీపాల్‌రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయినగర్ కాలనీలో కాలనీవాసులతో సమావేశం అయిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి...

రామచంద్రాపురం డివిజన్ పరధిలోని శ్రీసాయినగర్ కాలనీ, ఎస్వీఎస్టి అవతార్ అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలపరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ఎస్వి ఎస్టి అవతార్ అపార్ట్‌మెంట్‌వాసులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అపార్ట్‌మెంట్‌వాసుల వినతిమేరకు 24 గంటల్లోగా నూతన బోర్‌వెల్ వేయించడంతోపాటు స్వాగత తోరణం నిరర్మిస్తామని హామీ ఇచ్చారు. శ్రీసాయినగర్ కాలనీవాసులతో సమావేశం అయిన ఎమ్మెల్యే ప్రజల సౌకర్యార్థం సొసైటీ కార్యాలయ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. జాతీయరహదారినుంచి కాలనీ లోపలికి వెళ్లేందుకు ర్యాంపులతోపాటు బెల్ మౌత్ రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బస్‌డిపో రోడ్డు తోపాటు కాలనీల అంతర్గత రోడ్ల మరమ్మతులకు నిధులుకేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఈఈ సురేష్, డిఈలు వెంకటరమణ, శివకుమార్, నాగరాజు, నాయకులు పరమేష్, ఐలేష్, కుమార్‌గౌడ్, రాజు, కాలనీ అధ్యక్షులు లక్ష్మన్‌యాదవ్, రవి, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐపై శిక్షణ

శిక్షణలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 19, ప్రభాతవార్త:

సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్న, అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా కృతిమమేధస్సు (ఏఐ) డిజిటల్ లెర్నింగ్ అంశాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. కాలేజీ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి.జానకిదేవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న విద్యావిధానాలకు అనుగుణంగా విద్యార్థులు ఏఐ డిజిటల్ సాంకేతికతపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పి.జానకిదేవి శిక్షణలో పాల్గొని ఏఐ వినియోగం, డిజిటల్ సాధనలు. స్మార్ట్‌తరగతి గదులు, ఆన్లైన్‌విద్య అవసరాలు, ఆధునిక బోధనావిధానాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఎం.దేవసుగుణరావు, నోడల్ ఆఫీసర్ టి.మంజుల, కళాశాల ప్రిన్సిపల్ పి.జానకిదేవి, ఈఈఈఈ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి ఇందిరా ప్రియదర్శిని, అధ్యాపకులు, విద్యార్థులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హోతిబిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాణిక్యరావు

హోతిబిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్యరావు

జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:

మండలం హోతిబి గ్రామంలో సర్పంచ్ డి.మచ్చందర్ ఆధ్వర్యంలో 20లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు, అండర్‌డ్రైనేజ్ నిర్మాణపనులను శుక్రవారం ఎమ్మెల్యే మాణిక్యరావు పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. గ్రామంలోని వార్డులో అంతర్గత మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈపనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలుపడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నాణ్యతాప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రతి ఒక్కరు మొక్కలునాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం గ్రామస్థులకు మొక్కలను పంపిణీచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.మచ్చంధర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఝరాసంఘం మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు రాజు,చేస్మొద్దీన్, మోహన్ రాథోడ్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, వెంకట్, భీంరావ్, మాజీ సర్పంచులు చిన్నారెడ్డి, అమీత్‌కుమార్, రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పర్వేజ్‌పటేల్, సహీద్, వీర్‌శెట్టి, నాయకులు శ్రీకాంత్, ఉపసర్పంచ్ విష్ణు, వార్డ్‌మెంబర్‌లు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొగుడంపల్లిలో కురిసిన వర్షం.. రైతుల్లో ఆనందం

మొగుడంపల్లిలో జోరుగా కురుస్తున్న వర్షం

మొగుడంపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రం మొగుడంపల్లిలో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తంచేశారు. గత కొన్నిరోజులుగా ఎండతీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి భానుడిభగభగలతో ఉక్కపోతనెలకొనగా, సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారి మేఘాలుకమ్ముకుని వర్షంకురిసింది. వర్షంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊరటపొందారు. మరోవైపు, వ్యవసాయ పనులకు ఈవర్షం ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిస్తే సాగుపనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.

బాలసభలో విద్యార్థులతో సహపంక్తి భోజనం

గుమ్మడిదల, జూన్ 19, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామబాలసభ కార్యక్రమం సందర్భంగా మంబాపూర్ ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తిభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులతోకలిసి భోజనంచేశారు. ఈసందర్భంగా వారు విద్యార్థులతో ముచ్చటించి వారివిద్యాభ్యాసం, పాఠశాల సౌకర్యాలు, వ్యక్తిగతపరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఉచిత సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన ఉత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు సైకిల్‌పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను చిన్నపిల్లలతో కలిసి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డిలు కట్‌చేశారు. ఈసందర్భంగా 350మంది చిన్నపిల్లలకు సైకిళ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, తోపాజి అనంతకిషన్, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

ఏఈఓ సంగమేశ్వర్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఏఈఓను సన్మానించి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

మనూర్, జూన్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మనూర్ క్లస్టర్ ఏఈఓగా విధులు నిర్వహించి రాయికోడ్ మండలం సిరూర్ క్లస్టర్‌కు ఏఈఓగా బదిలీపై వెళుతున్న ఈ సంగమేశ్వర్‌ను శుక్రవారం ఘనంగాసన్మానించి ఆత్మీయవీడ్కోలు పలికారు. మనూర్ క్లస్టర్ ఏఈఓగా కె.శ్రవంతి ఏఈఓగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్, ఏఈఓలు ప్రవీణ, వెంకటేశం, ప్రశాంత్, సంధ్య, కరణం కృష్ణ, మనూర్, మైకోడ్, డోవూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో డ్రై డే కార్యక్రమం

లక్ష్మీపూర్‌లో డ్రై డే నిర్వహిస్తున్న దృశ్యం

బెజ్జంకి, జూన్ 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ముక్కిస కవితరత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటి ఆవరణలో చుట్టుపక్కల తిరిగి నీరు నిలువ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని పారబోశారు. పిచ్చిమొక్కల తొలగింపుకు అందరూ సహకరించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు వృద్ధిచెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్, వార్డుసభ్యులు వనపర్తి పద్మ, అంగన్‌వాడీ టీచర్ వెంకట లక్ష్మి, సీఏలు పద్మ, లావణ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్లేపల్లిలో...

మండల పరిధిలోని కళ్లేపల్లిలో సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో ప్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసర ప్రాంతాలన పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్‌వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈగలువాలిన, పాచిపోయిన ఆహారపదార్థాలను తీసుకోవద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేషివినీత్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డుసభ్యులు పబ్బతి విజయ, మంకాల మోహన్, కోరుకొప్పుల పార్వతి, బుర్ర పద్మ, వేదిరే రాజయ్య, వేదిరే సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటిసమస్య పరిష్కారానికి జోనల్ కమిషనర్‌కు వినతి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న సింధు ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త:

భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో నెలకొన్న నీటి సమస్యపరిష్కారానికి శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్‌కమిషనర్ నారాయణ అమిత్‌ను భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు. నీటిసమస్య పరిష్కారానికి జోనల్ కమిషనర్‌తో మాజీ కార్పొరేటర్ చర్చించారు. ఈసందర్భంగా సింధూఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ, భారతీ నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలని కమిషనర్ దృష్టికి తీసుకు పోయామని పేర్కొన్నారు.

బోరంచ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

-అమ్మవారికి 10లక్షల 28వేల 404 రూపాయలు సమర్పణ

బోరంచ నల్లపోచమ్మ ఆలయహుండీని లెక్కిస్తున్న దృశ్యం

మనూర్, జూన్ 19, ప్రభాతవార్త:

మండలపరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి 10లక్షల 28వేల 404 రూపాయలను చెల్లించుకుంటున్న ఆలయ ఈఓ శివరుద్రప్ప తెలిపారు. ఆలయహుండీని దేవాదాయశాఖ అధికారులు, భక్తుల సమక్షంలో లెక్కించామన్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ రంగారావు, శివానంద్, అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి, ఆలయకమిటీ మాజీచైర్మన్ మల్లయ్య, ఆలయ సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రాజారాంతండా ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ప్రాథమికపాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం దృశ్యం

కంగ్టి, జూన్ 19, ప్రభాతవార్త:

మండలపరిధిలోని రాజారాంతండాలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మణిరాం నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతిల ఆధ్వర్యంలో కొనసాగిన సామూహిక అక్షరాభ్యాసం అహ్లాదభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు జీవన్‌జాదవ్, గోకుల్, శేషేరావ్, ధూమ్‌సింగ్, వసురం దేవిసింగ్, ఉపాధ్యాయులు సతీష్, మోనిక, ధోలీబాయి, విద్యార్థులు ఉన్నారు.

పెద్దమ్మ దయతో పల్లెలు పచ్చగా ఉండాలి

-ఎమ్మెల్యే రోహిత్‌రావు

బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట, జూన్ 19, ప్రభాతవార్త:

పెద్దమ్మతల్లి కరుణాకటాక్షాలతో సమృద్ధిగా వర్షాలుకురిసి పల్లెలు పచ్చగా కళకళలాడాలని, రాష్ట్రం సిరిసంపదలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆకాంక్షించారు. శుక్రవారం మండల పరిధిలోని కోడుపాక గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయ రెండో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన బోనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కోడుపాకగ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాలవేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేష్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్, ఏగొండ, శేఖర్, యాదగిరి, నాయకులు భూమయ్య, సతీష్, అప్సర్, మహేష్ గుప్తా, ఖలీం, సంగమేష్, శివయ్య, రాములు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ వివాహవేడుకల్లో ఎస్ఐ

మొగుడంపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:

మొగుడంపల్లి మండలం చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మహేష్-మోనిక వివాహవేడుకల్లో ఎస్ఐ వినయ్‌కుమార్, ఏఎస్ఐ మల్లేశం, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించారు. అనంతరం వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపకంగా స్మృతిచిత్రాలు దిగారు. తోటిసిబ్బంది వివాహ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలి

-మండల ఉపాధ్యాయులకు ఎంఈఓ శ్రీనివాస్ సూచన

సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త:

పాఠశాలల్లో విద్యార్థుల నమోదుశాతం పెంచి నాణ్యమైనవిద్యను అందించాలని మండలవిద్యాధికారి నాగారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గైరాన్‌తండాలోని ఎంపిపిఎస్ పాఠశాలను ఎంఈఓ సందర్శించి పాఠశాలలో ఎఫ్ఎల్ఎం బోధన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. రెండవతరగతి విద్యార్థులకు తెలుగుభాషాబోధనను పరిశీలించారు. విద్యార్థులకు సులభరీతిలో పఠనం చేయడం అభినందనీయమని కొనియాడారు. బడిలో 100శాతం నమోదుసాధించి మెరుగైనవిద్యను అందించాలని, దీంతో పోషకులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరుగుతుందని, ఫలితంగా తమచిన్నారులు విద్యను అందుకునేందుకు ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకే పంపుతారని ఎంఈఓ గుర్తుచేశారు.

సర్‌పై బిఎల్ఓకు తహసీల్దార్ సూచనలు

సర్‌పై బిఎల్ఓలకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ హసీనాబేగం

కంది, జూన్ 19, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితాను శుద్ధిచేసేందుకే సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హసీనాబేగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కందిలోని రైతువేదికలో బిఎల్ఓలకు సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలుసూచనలు చేశారు. సర్‌లో కొత్త ఓటర్లను చేర్చడం, అర్హత లేని పేర్లను తొలగించడం జరుగుతుందన్నారు. 23 సంవత్సరాల తరువాత భారత దేశవ్యాప్తంగా ప్రారంభమైనట్లు గుర్తుచేశారు. జూన్ 25వ తారీఖు నుంచి మండలంలో సర్ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని తహసీల్దార్ బిఎల్ఓలకు సూచించారు.

భద్రతా ప్రమాణాలను పాటించాలి

-ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ

పాఠశాల బస్సు పత్రాలను తనిఖీ చేస్తున్న సిఐ సత్యనారాయణ

గజ్వేల్ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:

విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో ప్రైవేట్ పాఠశాలల బస్సులలో భద్రతాప్రమాణాలు, సంబంధితపత్రాలను క్షుణ్ణంగాతనిఖీచేశారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు, సహాయకసిబ్బందికి విద్యార్థులభద్రతకు సంబంధించిన పలుసూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలబస్సులకు ఫిట్నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, పియుసి సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. బస్సు సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని పేర్కొన్నారు.

బిఎల్ఓలకు శిక్షణ, బిఎల్ఏలకు అవగాహన పకడ్బందీగా నిర్వహించాలి

-తహసీల్దార్ పరమేశం, కమిషనర్ దశరథ్

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

గుమ్మడిదల, జూన్ 19, ప్రభాతవార్త:

గుమ్మడిదల మండల పరిధిలోని బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ) బూత్ లెవల్ ఏజెంట్లు కోసం ప్రత్యేక సంక్షిప్త సవరణ సర్ కార్యక్రమంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం శుక్రవారం గుమ్మడిదల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ్, పాల్గొని మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుండి జూలై 24వ తేదీవరకు బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ప్రజలు వారికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్, మాస్టర్ ట్రైనర్లు రామచంద్రారెడ్డి, ఏవీఎస్ఎన్ ప్రసాద్ పాల్గొని సర్ ప్రక్రియపై వివరాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పిఎల్ఎలకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

తరగతి గదుల కొరతతో విద్యార్థుల అవస్థలు

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం



తరగతి గదులను పరిశీలిస్తున్న దృశ్యం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం

మొగుడంపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:

మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో తరగతిగదుల కొరతతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ వై.నరోత్తం ఆరోపించారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంటసిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడుసంవత్సరాల క్రితం పాతపాఠశాల భవనాన్ని తొలగించి మన ఊరు-మనబడి పథకం కింద రూ.1.45 కోట్లతో కొత్త భవన నిర్మాణానికి మంజూరుచేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ సుమారు రూ.90లక్షల విలువైనపనులు పూర్తిచేసినప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఫలితంగా సుమారు 180 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల గదుల్లోనే ఉన్నతపాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారని, ఉదయం ప్రాథమికపాఠశాల, మధ్యాహ్నం ఉన్నతపాఠశాల తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనివల్ల విద్యార్థుల విద్యాభ్యాసం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేస్తోందని, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వపాఠశాలలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒకే పూట బడుల నిర్వహణ కారణంగా విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించలేకపోతున్నారని, ఉపాధ్యాయులు కూడా సమర్థవంతంగా బోధన చేయలేకపోతున్నారని అన్నారు. ఇంటిగ్రేటెడ్‌స్కూల్స్ పేరుతో ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతిపాదనలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని, వాటిపై పూర్తి పారదర్శకతతో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమైతే స్వతంత్రవిచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలని కోరారు. మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించిన సందర్భంగా వంటసిబ్బంది బిల్లులు ఆలస్యంగా వస్తున్నాయని, అందుతున్న నిధులు సరిపోవడంలేదని తమదృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈసమస్యను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ధనసిరి ఉన్నతపాఠశాల భవననిర్మాణానికి సంబంధించిన పెండింగ్‌బిల్లులను తక్షణమే విడుదలచేసి పనులు పూర్తిచేయాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన మనఊరు-మనబడి పనులను పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీపడకుండా ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతంచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిమాణిక్, మాజీసర్పంచ్ శంకర్, నాయకులు ఎస్.గోపాల్, ఎం.మల్లేశం, చెంగల్ జైపాల్, పవన్ రాథోడ్, మేఘనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.